విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి -దేవరపల్లి

విశాఖ ఉక్కును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని దేవరపల్లి బిహెచ్ఎస్ఆర్ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ డి.సువర్ణరాజు అన్నారు. సోమవారం విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేయాలని కోరుతూ ఈనెల 8న ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డి.సువర్ణరాజు మాట్లాడారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కార్మికుల కోసం తాను విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణకు వ్యతిరేకంగా కోర్టులో ఫిల్ వేశానని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను విరమించుకోవాలని వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు వామపక్ష పార్టీలు ప్లాంట్ ఉద్యోగులు వేయి రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను విరమించుకోవాలని సునీల్ డిమాండ్ చేశారు.

విభజన హామీలకు తూట్లు

- ఉపాధి అవకాశాలు కనుమరుగు
- ప్రత్యామ్నాయ విధానాలతోనే సుపరిపాలన
- ప్రజా రక్షణ భేరి యాత్రలో వక్తలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, రాజానగరం

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలకు తూట్లు పొడిచిందని, ఇలాంటి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు లోకనాథం పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర సోమవారం జిల్లాలో పర్యటించింది. రాజానగరం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ పలువురు నాయకులు పూలమాలలతో యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లాలాచెరువు సెంటర్ నుంచి బైకు ర్యాలీ నిర్వహించారు. కోటిపల్లి బస్టాండ్ సెంటర్లో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ విభజన చట్టాలకు మోడీ ప్రభుత్వం తూట్లు పొడిచినా జగన్ ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడలేదన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ, పోలవరం నిర్మాణం, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు వంటి హామీలు అటకెక్కాయన్నారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతి మందగించిందన్నారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. గోదావరి బేసిన్‌లో గ్యాస్ నిక్షేపాలు గుజరాత్ తరలిపోతున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం అదానీ- అంబానీల సేవలో తరిస్తోందన్నారు. రైలు ప్రమాదాలు ప్రయివేటీకరణ ఫలితమేనన్నారు. బటన్ నొక్కటం వల్ల ఎంత మంది జీవితాలు మారాయని జగన్‌ను ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసగించారన్నారు. స్మార్ట్ మీటర్లతో ప్రజల జేబులకు చిల్లుపెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. పేదలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టి చంద్రబాబు ఏమి ఆశించి బిజెపికి లొంగిపోయారని ప్రశ్నించారు. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని చంద్రబాబు దెబ్బతీశారన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మోడీ పాలనలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలు మూతపడి లక్షలాది మంది ఉపాధికి దూరమయ్యారఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వ హక్కులను మోడీ ప్రభుత్వం లాగేసుకుంటోందన్నారు. దీన్ని ప్రశ్నించాల్సిన జగన్ ప్రభుత్వం నోరెళ్లబెట్టి చూడటం చేతకానితనమేనన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పోటీపడి మద్దతు తెలపడం సరైంది కాదన్నారు. ప్రజలను రక్షించుకోవడం కోసం సిపిఎం చేపట్టిన ఈ యాత్రకు ప్రజలు మద్దతు తెలపా లన్నారు. 15న విజయవాడలో జరిగే ప్రజా గర్జనను జయప్రదం చేయాలన్నారు.

బహిరంగ సభకు హాజరైన జనం

సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ 15 ఏళ్లలో జిల్లాకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. జివికె, జిఎంఆర్ వంటి పవర్ ప్లాంట్లు మూతపడ్డాయన్నారు. సిరామిక్స్ సంస్థలకూ అదే దుస్థితి తలెత్తిందన్నారు. ఫలితంగా వేలాది మంది ఉపాధికి దూరమయ్యారన్నారు. ఎంపీ, అధికార పార్టీ ఎంఎల్ఎలు జిల్లాలో ఉపాధి అవకాశాలను పూర్తిగా విస్మరించారన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటైన మాల్స్‌లో కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కరువయ్యాయన్నారు. ఈ సభలో సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారం, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ధనలక్ష్మి, ఎవి.నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు కొల్లాటి శ్రీనివాసరావు, హరిబాబు, సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, ఎస్ఎస్.మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు, బి. రాజులోవ, టి.తులసి, ఎం.సుందరబాబు, కెవిఎస్.రామచంద్రరావు, మహిళా సంఘం నాయకులు బేబిరాణి, అన్నామణి తదితరులు పాల్గొన్నారు.

యాత్ర సాగింది ఇలా..

రాజానగరం నుంచి హైవే మీదుగా లాలాచెరువు సెంటరు చేరుకోగా అక్కడి నుంచి స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ప్రజానాట్యమండలి కళాకారులు డప్పులతో ఉత్సాహంగా ర్యాలీ ముందుకు సాగింది. సెంట్రల్ జైలు రోడ్డు, వై.జంక్షన్, స్టేడియం రోడ్డు, శ్యామలా సెంటర్‌లోని సిపిఎం కార్యాలయం వరకూ ర్యాలీ చేపట్టారు. అక్కడి నుంచి రెడ్ షర్ట్ వాలంటీర్లు ఎర్రజెండాలు చేతబూని కవాతు నిర్వహించారు.

సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శి అరుణ్

కళాకారుల నృత్య ప్రదర్శన

రాజానగరంలో యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

జెండా ఊపి 5కె రన్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ హర్షకుమార్

ఉత్సాహంగా 5కె రన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజీవ్ గాంధీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం 5కె రన్ నిర్వహించారు. రాజీవ్ గాంధీ విద్యాసంస్థల చైర్మన్, మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ జెండా ఊపి ఈ రన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసానికి, శారీరక ధారుడ్యానికి దోహదపడే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నూతనోత్తేజం నింపుతాయన్నారు. కళాశాల నుంచి ప్రారంభమైన 5కె రన్ పేపరు మిల్లు రోడ్డు మీదుగా కంబాలచెరువు పార్కు, క్వారీ మార్కెట్ సెంటర్, ఆనంద్ నగర్, మల్లయ్యపేట నుంచి తిరిగి రాజీవ్ గాంధీ కళాశాల చేరుకుంది. విద్యార్థులు చాలా ఉత్సాహంగా రన్ లో పాల్గొన్నారు. మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ రన్‌లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులను హర్షకుమార్ అందించారు. కళాశాల ప్రిన్సిపల్ మేరీ జోన్స్ విద్యార్థులను అభినందించారు.

వేమగిరిలో రైతులకు సత్కారం

ప్రజాశక్తి - కడియం

మండలంలోని వేమగిరికి చెందిన ప్రముఖ రైతు అబ్బిరెడ్డి వీరరాజారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కిరణ్‌కుమార్ సోమవారం మండలంలోని పలువురు రైతులను ఘనంగా సత్కరించారు. రాజారావు ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఈ సత్కారాలను ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి రావిపాటి రామచంద్రరావు హాజరై మాట్లాడారు. రాజారావు రైతుగా కడియం మండలంలో విశేష గుర్తింపు పొందారన్నారు. ఆయన ఆదర్శాలతో నడుచుకుంటున్న కుమారుడు కిరణ్ కుమార్ కూడా రైతుల కోసం తన వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వేమగిరి యూనియన్ బ్యాంక్ మేనేజర్ వంశీ, రావిపాటి వెంకటేశ్వరరావు, మెల్లిం భాస్కరరావు, జిఎఫ్ చర్చి పాస్టర్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

వేమగిరిలో రైతులను సత్కరిస్తున్న కిరణ్ కుమార్

జాతీయ క్రికెట్ పోటీలకు దేవరపల్లి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి -దేవరపల్లి

డెహ్రాడూన్‌లో జరగబోయే ఉమెన్స్ అండర్-15 జాతీయ క్రికెట్ పోటీలకు దేవరపల్లి అంబటి సత్యనారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఒ.సాహితీశ్రీ, లీలా సాయి ప్రసన్న ఎంపికయ్యారని పీడీ ఓరుగంటి నాగరాజు తెలిపారు. సోమవారం పాఠశాలలో నాగరాజు విలేకరులతో మాట్లాడారు. మంగళగిరిలో జరిగిన అండర్-15 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రికెట్ ఉమెన్ టీమ్ ఎంపిక పోటీల్లో వీరి ప్రతిభ చాటారన్నారు. ఇదే స్ఫూర్తితో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభను కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్ఎం శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎన్ఎఫ్ స్టాల్ ప్రారంభం

ప్రజాశక్తి - సీతానగరం

ప్రకృతి సాగు ద్వారా చేపట్టిన వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేందుకు ఏర్పాటు చేసిన ఎన్ఎఫ్ స్టాల్‌ను మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ రమేష్ ప్రారంభించారు. ఎన్ఎఫ్ మౌనిక మాట్లాడుతూ రసాయనిక ఉత్పత్తులు తినడం ద్వారా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈ నేపథ్యంలో మంచి ఆరోగ్యం కోసం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఎంతగానో దోహద పడతాయన్నారు. తక్కువ ఖర్చుతో ఆరోగ్య వంతమైన పంటను అందించటంలో ప్రకృతి వ్యవసాయం పాత్ర ముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాష్, ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జి రమేష్, దుర్గ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

'భవిత' విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక తాడితోటలో గల భవిత ఉపకేంద్రంలో వికలాంగ విద్యార్థులకు ట్యాబ్‌లను సోమవారం కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పెన్షన్లపై విద్యార్థుల తల్లిదండ్రులను ఆరా తీశారు. జిల్లా సమగ్ర శిక్షా కో-ఆర్డినేటర్ కనకబాబు మాట్లాడుతూ రాజమహేంద్రవరం అర్బన్‌లో నలుగురు విద్యార్థులకు, ముగ్గురు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్లకు ట్యాబ్‌లను అందించామన్నారు. ఈ ట్యాబ్‌లలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం 17 రకాల ఆండ్రాయిడ్ అప్లికేషన్లను ఇన్‌స్టాల్ చేశామన్నారు. వీటి వినియోగంపైనా శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఒ ఎస్.అబ్రహం, అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్‌కుమార్, సమగ్ర శిక్షా ఎకౌంటు ఆఫీసర్ జె.స్నేహలత, భవిత ఉపకేంద్రం ఐఇఆర్‌పిలు దారా చిట్టి, బి.మేరీరాణి, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల స్పెషల్ ఎడ్యుకేటర్ తిరుపతి రాజు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబులను అందిస్తున్న కలెక్టర్ మాధవీలత

సిఎంకు పాత్రికేయుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

విలేకర్లకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్న సందర్భంగా తాళ్లపూడి మండల ప్రెస్‌క్లబ్ విలేకర్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, హోం మంత్రి తానేటి వనితకు, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం థాంక్యూ సిఎం సార్ అంటూ కేక్ కట్ చేశారు. ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, వైసిపి మండల అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు కె.కేశవనారాయణ, ఎఎంసి చైర్మన్ వల్లభశెట్టి శ్రీను, నాయకులు నూతంగి సురేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి వనితను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కన్వీనర్ అప్పన్నరాజా, విలేకర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి దారవరం రైల్వేగేటు మూసివేత

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం దారవరం రైల్వే రోడ్డు క్రాసింగ్ గేట్ మరమ్మతుల నిమిత్తం ఈ నెల 7వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 10 తేదీ సాయంత్రం 6 గంటల వరకు మూసివేస్తున్నామని రైల్వే అధికారులు తెలిపారు. నిడదవోలు బ్రాహ్మణగూడెం గ్రామాల నుంచి దారవరం మీదుగా వెళ్లే ప్రయాణిలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని రైల్వే అధికారులు తెలిపారు.

పిసిసి అధ్యక్షుడు రుద్రరాజుకు స్వాగతం

ప్రజాశక్తి - పెరవలి

పిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సోమవారం మండపేట వస్తున్న సందర్భంగా రాజమహేంద్రవరం విమానాశ్రయం వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అరుణకుమారి పూలబొకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో మండలాల వారీగా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో బాలేపల్లి మురళీధర్, ఆకుల బాగ్యాలక్ష్మి, గెడ్డం సాయిబాబా, కాటం రవి, జైన్, కొవ్వూరి శ్రీనివాస్, జె.సతీష్, జి.రామానాయుడు, డాక్టర్ వడయార్ పాల్గొన్నారు.

సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షునిగా జోడాల

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా జోడాల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నారని ఆయన విలేకరులకు తెలిపారు. తనతో పాటు ప్రధాన కార్యదర్శిగా దాసరి శివ సత్యమూర్తి, కోశాధికారిగా బి.శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షునిగా టి.సోమశేఖర్, మహిళా అధ్యక్షురాలిగా ఎస్.వాసుదేవి, మహిళా కార్యదర్శిగా వి.త్రివేణి, రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులుగా కోట్ల రాజకుమారి, ఎ.గణేశ్వరరావు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.

కొత్తపల్లిలో 'బాబు ష్యూరిటీ..'

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని కొత్తపల్లిలో సోమవారం టిడిపి మండల అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ, మహాశక్తి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌విఎస్.అప్పలరాజు, జడ్‌పిటిసి మాజీ సభ్యులు పాలూరి బోసుబాబు, కంచుమర్తి రాఘవ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబును సిఎం చేయాలన్నారు. ఈ అరాచక పాలనకు చరమగీతం పాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడపా భరత్‌బాబు, సాలపు నలమహారాజు, దిండి రాజు, మన్నం రాంబాబు, ఎ.సింగారయ్య, సురేష్, ఎం.వెంకటరావు, బి.శ్రీనివాస్, కె.సత్యవతి, పి.ధర్మానందకుమారి, ఎన్.సూర్యావతి, జి.అనంతలక్ష్మి, ఆర్.లక్ష్మి, కె.లక్ష్మి పాల్గొన్నారు.

స్టాఫ్‌నర్సుల భర్తీలో పారదర్శకత అవసరం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

విశాఖ, రాజమహేంద్రవరం పరిధిలోని కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీని పారదర్శకంగా నిర్వహించాలని ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్ జెఎసి చైర్మన్ ఎవి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూనియన్ ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ప్రజా రక్షణ భేరి యాత్ర సోమవారం జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు స్టాఫ్ నర్సులు పోస్టుల భర్తీలో జరుగుతున్న అవకతవకలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎవి.నాగేశ్వరరావు మాట్లాడారు. తూర్పుగోదావరి జిల్లా రీజనల్ డైరెక్టరు కార్యాలయ పరిధిలో రెండో విడత జాబితా సిద్ధం చేశారన్నారు. ఈ జాబితా తప్పుల తడకగా ఉందన్నారు. గతంలో మొదటి జాబితాలోనూ ఇదే విధానం. అవలంభించారన్నారు. అక్రమాలకు పాల్పడి అర్హులకు అన్యాయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

సూర్యనారాయణకు పలువురి నివాళి

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని రంపయర్రంపాలేనికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు మాజీ సొసైటీ డైరెక్టర్, మాజీ గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్, ఎంపిటిసి మాజీ సభ్యుడు, తంటికొండ దేవస్థానం అభివృద్ధి కమిటీ ధర్మకర్త పాటి సూర్యనారాయణ(70) అనారోగ్యంతో ఆదివారం రాత్రి కన్నుమూశారు. విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు దాసరి రమేష్, సుంకర వీరబాబు, పాటి రాంబాబు, టిడిపి నాయకులు ఉంగరాల రాములు సూర్యనారాయణ ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుమారులు పాటి సత్యనారాయణ, పాటి రాజాలకు ధైర్యం చెప్పారు. సూర్యనారాయణ మతి వైసిపికి తీరని లోటన్నారు. ఆయన పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, టిడిపి నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - గోపాలపురం

రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూర్చి నూరు శాతం ఆరోగ్యవంతులుగా చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం దోహదపడుతుందని ఎంఎల్ఎ తలారి వెంకటరావు అన్నారు. సోమవారం మండలంలోని సంజీవపురం పంచాయతీలోని రేగులకుంట హైస్కూల్లో సర్పంచ్ ఇళ్ల శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జగనన్న వైద్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు పోతిరెడ్డి నాగరాజు, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, ఎఒ రాజారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాణసంచా షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి - పెరవలి

పెరవలి గ్రామ పరిధిలో ఉన్న హోల్‌సేల్ బాణ సంచా దుకాణాలను సోమవారం సాయంత్రం కొవ్వూరు డిఎస్‌పి విఎస్ఎన్.వర్మ తనిఖీ చేశారు. బాణసంచా దుకాణాల్లో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలను పరిశీలించారు. బాణసంచా నిల్వలపై ఆరా తీశారు. షాపుల్లో ఫైర్ సేఫ్టీ పరికరాల సామర్థ్యం స్వయంగా పరిశీలించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 200 లీటర్ల కెపాసిటీతో నీటి డ్రమ్ములు అందుబాటులో ఉంచడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సిఐ కె.వెంకటేశ్వరరావు, రైటర్ బుద్దేశ్వరరావు, విఆర్ఒ సొంగరాజు, సిబ్బంది ఉన్నారు.

టిడిపి దళిత సమ్మేళన సభకు తరలిన నాయకులు

గోకవరం : సోమవారం మంగళగిరిలో నిర్వహించిన టిడిపి దళిత సమ్మేళన సభకు గోకవరంలో దళిత నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జగన్ సిఎం అయినప్పటి నుంచి దళితులపై దాడులు, హత్యలు పెరిగాయన్నారు. సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి దళితుల నోట్లో మట్టి కొట్టారన్నారు. మాస్కులు అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్‌ను హింసించారన్నారు. దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేశారని తెలిపారు. లిక్కర్ రేట్లు, ఇసుక అక్రమాలు, అత్యాచారాలపై ప్రశ్నించినందుకు దళితులను హింసిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం దళితుల చేతిలోనే అంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈది అశోక్, టిడిపి మండల మీడియా కో-ఆర్డినేటర్ కె.రాజు, టిడిపి మండల అధ్యక్షులు మోర్త చిట్టిబాబు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ప్రజాసంకల్ప యాత్ర సంబరాలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రతిపక్ష నేతగా జగన్ ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా మండలం లోని పాలంగి లో నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాసనాయుడు కేక్ కట్ చేసి, సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో పేదల సమస్యలను తెలుసుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక వాటిని పరిష్కరించారన్నారు. అనంతరం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా పర్యటించి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, జడ్‌పిటిసి నందిగం భాస్కరరామయ్య, సర్పంచ్ బొక్కా శ్రీనివాస్, పిఎసిఎస్ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, గ్రామ నాయకులు పాలాటి శరత్, బొక్కా శివకుమార్, కట్టా గోపాలకృష్ణ, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీలు, పాల్గొన్నారు.

కేకును కట్ చేస్తున్న ఎంఎల్ఎ శ్రీనివాస్‌నాయుడు

విద్యార్థులకు నాసిరకం కూరలు

ప్రజాశక్తి - దేవరపల్లి

దేవరపల్లి అంబటి సత్యనారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో నాసిరకం ఆహారం పెడుతున్నారని పాఠశాల లైబ్రేరియన్ ఆలపాటి రామారావు తెలిపారు. సోమవారం పుచ్చు వంకాలు కోస్తుండగా తాను ప్రశ్నించాచని తెలిపారు. వెంటనే బంగాళదుంప కూర వండి పెట్టారన్నారు. కొన్ని నెలలుగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని వడ్డించడం లేదని ఆయన తెలిపారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదన్నారు. ఈ విషయాన్ని బయట పెట్టినందుకు వేధింపులకు దిగుతున్నారని తెలిపారు. దీనిపై ఎంఇఒలు తిరుమల దాస్, అప్పారావులను వివరణ కోరగా పాఠశాలలో పుచ్చిపోయిన వంకాయలు కోయడం వాస్తవమేనని, అవి పనికి రాకపోవడంతో విద్యార్థులకు వెంటనే బంగాళాదుంపల కూర తయారు చేసి పెట్టారన్నారు. ఎవరిపై వేధింపులకు పాల్పడలేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒలు పాఠశాలలోని వంటశాలను సందర్శించారు. ఏజెన్సీ నిర్వాహకులకు తగు సూచనలు ఇచ్చారు. ఇటువంటి ఘటనలు జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు.

వాసవి క్లబ్ జిల్లా గవర్నర్‌గా ప్రసాద్ ఎన్నిక

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

వాసవి క్లబ్ జిల్లా గవర్నర్‌గా కొవ్వూరుకు చెందిన వలివేటి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు కార్యదర్శిగా గ్రంధి గంగాధర్‌ప్రవీణ్, కోశాధికారిగా పలుకూరి రామారావు, జిల్లా కో-ఆర్డినేటర్లుగా బంగార కాశిఅన్నపూర్ణ, కె.రామ్‌కిషోర్, కె.వీరభద్రరావు, జోన్ చైర్మన్‌గా కేసా సురేష్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. క్లబ్ నూతన కార్యవర్గానికి పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

సచివాలయ ఉద్యోగిపై దాడి

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక మంగాయమ్మ రావు పేటలోని 15వ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.రామకృష్ణపై ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. అదే సచివాలయం పరిధిలోని వై.శ్రీను, ఎస్.అమత్ కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు కష్ణుడు గుడి వద్ద తనపై దౌర్జన్యం చేసి కొట్టారని బాధితుడు వాపోయాడు. పెన్షన్ కోసం అడిగి, అనర్హతకు సంబంధించిన వివరాలు తెలియజేసినప్పటికి తనను దూషించి తన పై దాడి చేశారన్నారు. రామకష్ణను తోటి ఉద్యోగుల సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసి దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో అంగన్‌వాడీ టీచర్ మృతి

ప్రజాశక్తి-అమలాపురం

విధులకు హాజరయ్యేందుకు బయలుదేరిన అంగన్‌వాడీను ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మతి చెందింది. సోమవారం అమలాపురంలో ఈ ఘటన జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అమలాపురం బి.సావరంలో నివాసం ఉంటున్న గూడూరి.రామలక్ష్మి (45) సోమవారం పి.గన్నవరం ప్రాజెక్టులో విధులకు హాజరయ్యేందుకు భర్త సురేష్‌తో కలసి స్కూటీపై బయలుదేరింది. ఇంటికి సమీపంలోనే ఈదరపల్లి బైపాస్ రోడ్డుకు వచ్చేసరికి వెనుక నుంచి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ వచ్చిన ట్రాక్టర్ ఢీకొనడంతో రామలక్ష్మి తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే ఘటనా స్థలంలోనే మతి చెందింది. పట్టణ సిఐ టి.క్రాంతికుమార్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. మతురాలికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

పలు కేసుల్లో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

పలు పాత కొత్త కేసుల్లో ఎనిమిది మంది నిందితులను ప్రతిపాడు ఎస్ఇబి పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఇబి ఎస్ఐ బి.శ్రీనివాస్ తెలిపిన వివరాలివి.. ఏలేశ్వరం శివారు అప్పన్నపాలెంలో 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి సుంకర నాగును అదుపులోకి తీసుకున్నామని అన్నారు. పాత కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న ఏలేశ్వరం, ప్రత్తిపాడు, కిర్లంపూడి మండలాల్లో ఏడుగురు వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఇబి పోలీసులు కష్ణార్జున, వెంకన్నదొర, దొరబాబు, వీరభద్రరావు, రామకష్ణ, జ్యోతి ఉన్నారు.

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న ముగ్గురిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. పట్టణంలోని ఒక ఆటో కన్సల్టింగ్ షాపులో ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ఎ.సుబ్రహ్మణ్యం, ఎన్.లోహిత్, ఆర్.కనకరాజులను రైడ్ చేసి అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,17,000 నగదు, ఆరు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో నిడదవోలు సిఐ కె.వెంకటేశ్వర్ రావు, నిడదవోలు ఎస్ఐ పి.నాగరాజు, కొవ్వూరు సిసిఎస్ ఎస్ఐ రవీంద్ర బాబు, హెడ్ కానిస్టేబుల్ కె.బాల సత్య కుమార్, హెడ్ కానిస్టేబుల్ కె.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో పట్టుబడిన యువకులు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి హైవేపై నిర్వహించిన తనిఖీలలో ద్విచక్ర వాహనంపై 5కేజీల 200గ్రాముల గంజాయితో ముగ్గురి యువకులు పట్టుబడ్డారు వీరిలో ఒకరు మైనర్ ఉన్నారు. దేవరపల్లి సిఐ కార్యాలయం తెలిపిన వివరాలు ప్రకారం.. కడప జిల్లా కమలాపురం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన చెప్పే ప్రసాద్ రెడ్డి, సాయి అఖిల్, మరో బాలుడు కలిసి విశాఖ జిల్లా అరకు దగ్గర పూజారి రఘు వద్ద గంజాయి కొన్నారన్నారు. వీరు కడప లో ఉండే ఒక వ్యక్తి కి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. వీరిద్దరిని అరెస్ట్ చెయ్యాల్సి ఉందన్నారు. తనిఖీల్లో తీసుకున్న ముగ్గురిని రిమాండ్‌కు పంపించారన్నారు. బాలుడుని ఏలూరు బాలల కోర్టుకి పంపించారన్నారు. తనిఖీలలో రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తహశీల్దార్, విఆర్ఒలు వెంకటేశ్వరరావు కామాక్షి పాల్గొన్నారు. దీనిపై కేసు నమోదు చేసి సిఐ అనసూయ శ్రీనివాసరావు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.శ్రీహరి రావు తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్ సలీంను, హోం గార్డ్ అనిల్ ను పై అదికారులు అభినందించారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

ప్రజాశక్తి-గోపాలపురం

రక్షణ కల్పించాలంటూ ప్రేమ ఒక జంట సోమవారం పోలీసులను ఆశ్రయించారు. వెంకటాయ పాలెం గ్రామానికి చెందిన అబ్బాయి హేమంత్, గోపాలపురానికి చెందిన అమ్మాయి ఇద్దరూ కాలేజీలు చదువుతూ ప్రేమించుకున్నారు. ఆరు సంవత్సరాలుగా ప్రేమలో ఉంటూ రాజమహేంద్రవరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో వివాహం చేసుకున్నానట్లు వారు తెలిపారు. దీంతో వీరి ప్రేమ పెళ్లి వీరు కుటుంబాలు ఒప్పుకోకపోవడంతో పోలీస్ స్టేషన్లో రక్షణ కల్పించాలంటూ ఆశ్రయించారు. ప్రేమికులు ఇద్దరూ మేజర్లు కావడంతో ఇరు కుటుంబ సభ్యులకు ఎస్ఐ కె.సతీష్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.

యానాం వార్తలు

పిడబ్ల్యుడి ఆఫీస్ వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

వేతనాల కోసం ఓచర్ పెయిడ్ సిబ్బంది నిరసన

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా ప్రజా పనుల శాఖలో పనిచేస్తున్న ఓచర్ పెయిడ్ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పుదుచ్చేరిలో ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ నేపథ్యంలో యానాం పిడబ్ల్యుడి ఆఫీస్ వద్ద ఓచర్ పెయిడ్ ఉద్యోగులు సోమవారం నిరసన తెలియజేశారు. పుదుచ్చేరి ప్రభుత్వ ముఖ్యమంత్రి రంగస్వామి గత అసెంబ్లీ సమావేశాల్లో రూ.18 వేల జీతం పెంచుతున్నట్లు ప్రకటించారని, కాని అది ప్రకటనకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. డైలీ రేటెడ్ చేయాలని, ఆ శాఖలో ఖాళీగా ఉన్న ఎంటిఎస్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనను 6 నుంచి 12వ తేదీ వరకు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు, ఓచర్ పెయిడ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

దుస్తుల కొనుగోలు సొమ్ము పెంపు

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలో షెడ్యూలు కులాలకు సంబంధించి దీపావళిని పురస్కరించుకుని నూతన వస్త్రాల కొనుగోలుకు పుదుచ్చేరి ప్రభుత్వం ఏటా ఇచ్చే సొమ్మును పెంచారని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆదిద్రావిడ సంక్షేమ శాఖ ద్వారా ఇచ్చే రూ.500ను రూ.1000కు ప్రభుత్వం పెంచిందని తెలిపారు.

అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు నలుగురు ఎంపిక

ప్రజాశక్తి - యానాం

తమిళనాడు రాష్ట్రం కొయంబత్తూర్‌లో ఈ నెల 7 నుంచి 10 తేదీ వరకు జరగనున్న 38వ నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు యానాం నుంచి నలుగురు క్రీడాకారులు ఎంపికైనట్టు అథ్లెటిక్స్ కోచ్ పబ్బినీడి శేఖర్ తెలిపారు. తమిళనాడు అథ్లెటిక్స్ అసోసియేషన్ అక్కడి నెహ్రూ స్టేడియంలో పోటీలను నిర్వహిస్తోందన్నారు. అండర్- 20 విభాగంలో పి.మనీషా-100, 200మీటర్లు పరుగు, 'ఎస్.తేజస్విని- 5 కిలోమీటర్ల పరుగు, ఎ.శివ- 800మీటర్ల పరుగు పోటీల్లో, అండర్-18 విభాగంలో వి.నాగస్వాతిశ్రీ-100, 200 మీటర్ల పరుగుల పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడాకారులను వ్యాయామోపాధ్యాయులు చింతా వెంకన్న, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి కాపగంటి సుమన్ అభినందించారు.

నాగుల చెరువులో జన చైతన్య యాత్ర

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని నాగుల చెరువు లో సోమవారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగుళ్ళ లీలా కృష్ణ సతీమణి అనిత జన చైతన్య యాత్ర నిర్వహించారు. ముందుగా గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. గ్రామంలో ఆమె ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను, యాత్ర ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మేడిశెట్టి దుర్గారావు, మేడిశెట్టి సుబ్రహ్మణ్యం, గంజా పండు, చొల్లంగి కిషోర్, చింతపల్లి బాలాజీ తదితరులు ,పాల్గొన్నారు.

అడుగంటుతున్న తాండవ

క్రమంగా తగ్గుతున్న నీటి నిల్వలు
ఆందోళనలో ఆయకట్టు రైతులు

సాగునీరుల లేక ఎండిపోయిన చేను

ప్రజాశక్తి- కోటనందూరు

తాండవ రిజర్వాయర్‌లో నీటి నిల్వలు అడుగంటుతున్నాయి. క్రమక్రమంగా నీటి మట్టం తగ్గడంతో ఆయకట్టు రైతుల్లో ఆందోళన నెలకొంది. మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీటిని అందించే ప్రధాన రిజర్వాయర్‌గా తాండవకు పేరుంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది నీటి నిల్వలు అడుగంటాయి. దీంతో మెట్ట ప్రాంత రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోంది.

తాండవ రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 380 అడుగులు కాగా, ప్రస్తుతం నీటి నిల్వలు 353.01 అడుగులు నీరుందని తాండవ రిజర్వాయర్ డిఇ పి.అనురాధ, జెఇ శ్యామ్‌కుమార్ తెలిపారు. తాండవ రిజర్వాయర్ డెడ్ స్టోరేజ్ 340 అడుగులుగా ఉంది. ప్రస్తుతం ఉన్న నీరు విడుదల చేసినా పూర్తిస్థాయిలో పంటలకు సరిపోదని అధికారులు చెబుతున్నారు.

కాకినాడ, అనకాపల్లి జిల్లాలకు చెందిన నాతవరం, కోటవరోట్ల, పాయకరావుపేట, తుని, కోటనందూరు, రౌతులపూడి మండలాల రైతులు సాగునీరు ఎద్దడితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాలు సైతం ముఖం చాటేయడంతో పంటలను కాపాడుకోలేక నానా తంటాలు పడుతున్నారు. ఈ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే పంటలు ఎండిపోయాయి. మరికొన్ని చోట్ల వరి పంట ఎదుగుదల పడిపోయింది. ప్రస్తుతం వరి పొలాలు పొట్ట దశలో ఉన్నాయి. ఉండగా నీరు అందకపోవడం వల్ల దిగుబడి ఘనంగా తగ్గిపోతుందని రైతులు విసారం వ్యక్తం చేస్తున్నారు. కోటనందూరు మండల పరిధిలో 17 గ్రామపంచాయతీలో గత ఏడాది10,400 ఎకరాల్లో వరి పంటను సాగు చేయగా, ఈ ఏడాది 9,542 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు వేశారు. కెఇ.చిన్నయ్యపాలెం, కోటనందూరు, పి.కొట్టాం, ఇండుగపల్లి, అల్లిపూడి, కెఎ.అగ్రహారం, ఎస్ఆర్ పేట గ్రామాల్లో 292 మంది రైతులు 695 ఎకరాల్లో నీరు లేక వరి పంటను సాగు చేయలేదు. ఒక్క కెఇ.చిన్నయ్యపాలెం గ్రామంలోనే 310 ఎకరాల్లో నీరు లేక వరి నాట్లు వేయలేదు. నాట్లు వేసినప్పటికీ నీరు లేక ఎండిపోయి పొలాలు బీటల వారాయని రైతులు కరక అప్పలనాయుడు, కరక నాగేశ్వరరావు, దూకే అప్పారావు, గుడివాడ రాంబాబు, దొక్కే కనకారావు, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంటలను సాగు చేయలేని రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

తాండవ నదిలో అడుగంటిన జలాలు

పొలాలు పూర్తిగా ఎండిపోయాయి

నీరందక వరి పొలాల పూర్తిగా ఎండిపోయాయి. వర్షాలు కురవకపోవడంతో పొలాల బీటలు వారాయి. ఒకొక్క ఎకరానికి రూ.15 వేల నుంచి రూ.20వేల వరకూ పెట్టుబడులు పెట్టాం. పంటలు చేతికి రాక, పెట్టుబడి డబ్బులు రాక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాం. ఇకనైనా స్పందించి ప్రభుత్వం ఆదుకోవాలి.

- దూకే కనకారావు, కెఇ.చిన్నయ్యపాలెం గ్రామం.

నీరు లేక సాగు చేయలేదు

ఈ ఏడాది అనుకున్న స్థాయిలో వర్షాలు కురవలేదు. తాండవ రిజర్వాయర్ నుంచి నీరు అందక పోవ డంతో ఈ ఏడాది పొలాలను సాగు చేయ లేకపోయాం. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. తినడానికి కూడా ధాన్యం గింజ లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.

- దుక్కే అప్పారావు, కెఇ.చిన్నయ్యపాలెం

నీటి నిల్వలు తగ్గిపోయాయి

తాండవ రిజర్వాయర్‌లో ఎన్నడూ లేనంతగా నీటి నిల్వలు తగ్గిపోయాయి. నీరు ఉన్నంతవరకు వరి పొలాలకు సాగునీటిని అందిస్తాం. ప్రస్తుతం ఉన్న నీరు పది రోజులు వరకే సరిపోతుంది.

- అనురాధ, డిఇ, తాండవ రిజర్వాయర్

వివేకానంద ఆశ్రమ విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి-అమలాపురం

స్వామి వివేకానంద ఆశ్రమ విద్యార్థులు రక్తదానం సోమవారం అమలాపురం ఏరియా ఆస్పత్రిలో రక్తదానం చేశారని యోగా శ్రీనివాస్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం వారు తరచు రక్తదానం చేస్తూ ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రక్తం అందించి ప్రాణం కాపాడుతున్నారు. తణుకు, రాజమహేంద్రవరం, కాకినాడ, కొత్తపేట, గన్నవరం, రాజోలు,గవర్నమెంట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న వారికి, అంబాజీపేట మిస్సమ్మ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణులకు వారికి, ప్లేట్లెట్స్ కోల్పోయిన వారికి యాక్సిడెంట్ గురైన వారికి ఇతర అనారోగ్యాలు రక్తం కోల్పోయిన వారికి రక్తదానం చేశారన్నారు. రక్తదానం చేస్తున్న వారిలో ఎం.సత్యవతి, పి.లక్ష్మి, చిత్తూరి దుర్గ, ఎన్.అంబిక, పి.దేవి తదితరులు ఉన్నారన్నారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-11-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 824.58 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాలొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
AMALAPURAM AREA CELL NO-8074656196

ఈదురు గాలులకు నేలకొరిగిన చేలు

ప్రజాశక్తి-రామచంద్రపురం



తాతపూడిలో నేలకొరిన వరిచేలు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తొలకరి వరి చేలు పలుచోట్ల నేలకొరిగాయి. అల్పపీడన వర్షాలతో పాటు ఈదురుగాలు కూడా వీస్తుండడంతో పలు పంటచేలు నేలకు ఒరిగాయి. ప్రస్తుతం తొలకరి వరిచేలు కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో అకాల వర్షాలతో రైతన్నలు ఆందోళనకు గురవుతున్నారు. మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో తొలకరి వరిచేలకు మరింత ప్రమాదం పొంచి ఉందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. పండిన పంట నేలకొరిగితే రైతులకు పంట నష్టం తప్పదని పలువురు రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. **కపిలేశ్వరపురం** అంగర, తాతపూడి, వల్లూరు, కపిలేశ్వరపురం, నేలటూరు, వెదురుమూడి, మాచర గ్రామాల్లోని పంట పొలాలు ఈదురు గాలులకు నేలనుంటాయి. కొన్నిచోట్ల పండిన చేలతోపాటువివిధ దశల్లో ఉన్న వరిచేలు నేల నంటి నీటిలో నానుతున్నాయని రైతులు వాపోతున్నారు. దీనికి తోడు వాతావరణ మార్పులతో దీనికి తోడు వాతావరణ మార్పులతో వరి చేలకు మరింత ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

గోతులమయంగా రహదారులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గంలోని రోడ్లన్నీ గోతులమయంగా ఉన్నాయి. దీంతో ఇక్కడ ప్రయాణికులకు మెయిన్ రోడ్లపై ప్రయాణించాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. వర్షాలు వస్తే ఈ రోడ్లన్నీ పలు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. ద్రాక్షారమ భీమేశ్వర స్వామి ఆలయానికి అనేక మంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు. రామచంద్రపురం నుండి ద్రాక్షారామం మెయిన్ రోడ్డు గత ఐదేళ్లుగా పూర్తిగా ఛిద్రమైంది. రామచంద్రపురం నుంచి ద్రాక్షారమ్మ మెయిన్ రోడ్డు యానం వరకు సుమారు 28 కిలోమీటర్లు పూర్తిగా పాడై ఉంది. దీంతోపాటుగా ద్రాక్షారామ వేలంపాలం రోడ్డు మరింత దారుణంగా ఉండగా, వెల్ల ఆదివారపు పేట ద్రాక్షారామ రోడ్డు, రామచంద్ర పురం మాలపాడు నదురుబాద రోడ్డు, ఎర్ర పోతవరం శివలా మెయిన్ రోడ్డు, రాజు వేరు దంగేరు మెయిన్ రోడ్డు, గొల్లపాలెం కాజులూరు మెయిన్ రోడ్డు, రామచంద్రపురం మండపేట మెయిన్ రోడ్డు ఇలా నియోజకవర్గంలోని రోడ్లన్నీ గుంతలు పడి కనీస మరమ్మతులు కూడా నోచలేదు. దీంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయ కోనేరులో వ్యర్థ జలాలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వర ఆలయం వద్దగల పుష్కరిణిలో ఆలయంలో పూజలు నిర్వహించిన వ్యర్థ జలాలు యథేచ్ఛగా కలుస్తున్న విషయాన్ని మానవ హక్కుల సంఘం నాయకులు ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో ప్రారంభం కానున్న కార్తీక మాస ఉత్సవాల ఏర్పాట్లను సోమవారం వారు పరిశీలించారు. నూతలపాటి అప్పలకొండ, కుంచె నానినాబు పాల్గొన్నారు.

కోనేరులో కలుస్తున్న వ్యర్థ జలాలు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
అమలాపురం
I.A. 390/2022 / O.S 20/2022

Between:
Yakkala Sai Lakshmi ...వాది
AND
Sugga Rekha and Others ... ప్రతివాదులు

పేపరు ప్రకటన

R-3 రెస్పాండెంట్
Tata Alekya, W/o Rajesh, D/o. Suggu Kasi Viswanadam,Suggu Plaza, D.No.2-2-14, Near Subbalamma Temple, Devangula Street, Amalapuram

పై నెంబరు దావాలోగల I.A.No390/2022, in OS No. 20/2022లో 3వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసు సమన్లు పంపిననూ మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రకటన ద్వారా 3వ రెస్పాండెంటు అయిన మీకు తెలియపరచుచున్నాము. వాయిదా ది.20-11-2023వ తేదీన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గారి వచ్చి 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియపర్చుకోవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు

వాయిదా తేది : 20-11-2023 సమయం 10.30 ని॥లకు

Amalapuram
Dommeti Venkateswara Rao
M.K.D.V. Kiran Advocates
Amalapuram,
cell:98498 61296, 9493332888

అమలాపురం పురపాలక సంఘము

ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానము

అమలాపురం పురపాలక సంఘ పరిధిలో సమగ్ర మంచినీటి సరఫరా అభివృద్ధి పథకం (Water Supply Improvement Scheme) నిర్వహించుటకుగాను డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయుటకు ఆసక్తి వ్యక్తీకరణ (Expression of Interest) క్రింద విధముగా ఆహ్వానించడమైనది.

1) షెడ్యుల్ పొందుటకు నాన్ రిఫండబుల్ డిసాజిట్	
ఎ) థర్డు పార్టి క్వాలిటీ కంట్రోల్	: రూ.5,000/- + రూ.500/- షెడ్యుల్ కాస్ట్
2) షెడ్యుల్ రుసుము చెలించుటకు ఆఖరు తేది	: ది.06-11-2023 నుండి ది.09-11-2023
3) టెండరు దరవత్తు చెల్లించుటకు ఆఖరు తేది	: ది.10-11-2023
4) షెడ్యుల్ సమర్పించుటకు ఆఖరు తేది	: ది.14-11-2023 సా॥4:00 గం॥ల వరకు
5) టెండరు తెరుచు తేది	: ది.14-11-2023 సా॥4:30 గం॥లకు

(నోట్: థర్డు పార్టి క్వాలిటీ కంట్రోల్ కొరకు 5 సం॥ముల అనుభవం కలిగిన వారికి మాత్రమే అర్హులు)
పూర్తి వివరములు ఆఫీసు పని వేళల యదు ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు.

సం/- కమీషనర్, అమలాపురం పురపాలక సంఘం

In The Court Of The IVth Additional Junior Civil Judge :: Kakinada
I.A.No.127/2023 in O.S.No.860/2021

Between:
State Bank Of India, Personal Banking Branch, Kakinada, Through Its Stressed Assets Resolution Centre (SARC) at Kakinada, Rep. by its Asst. General Manager, Kakinada.
...Petitioner /Plaintiff
AND
Badugu Rajkumar (Died) and Another
...Respondents /Defendants

TO: Proposed Respondent /2nd Defendant:
Badugu Sita Mahalakshmi, W/o. (Late) Raja Kumar, Aged 35 Years, D.No. 1-364/2, Rayadupalem, Opp. M.P.P.School, Ramanayyapeta, Kakinada-533005.

పై నెంబరు పిటీషనులో 1వ రెస్పాండెంటు /ప్రతివాది అయిన బడుగు రాజ్‌కుమార్ గారు చనిపోయినందున వారి వారసులుగా 2వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మిమ్ములను చేర్చుటకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్వేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.09-11-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.వి.రమణమూర్తి
అడ్వకేట్, కాకినాడ. సెల్: 98485 02492

In The Court Of The IVth Additional Junior Civil Judge :: Kakinada
I.A.No.129/2023 in O.S.No.860/2021

Between:
State Bank Of India, Personal Banking Branch, Kakinada, Through Its Stressed Assets Resolution Centre (SARC) at Kakinada, Rep. by its Asst. General Manager, Kakinada.
...Petitioner /Plaintiff
AND
Badugu Rajkumar (Died) and Another
...Respondents /Defendants

TO: Proposed Respondent /2nd Defendant:
Badugu Sita Mahalakshmi, W/o. (Late) Raja Kumar, Aged 35 Years, D.No. 1-364/2, Rayadupalem, Opp. M.P.P.School, Ramanayyapeta, Kakinada-533005.

పై నెంబరు పిటీషనులో 1వ రెస్పాండెంటు /ప్రతివాది అయిన బడుగు రాజ్‌కుమార్ గారు చనిపోయినందున వారి వారసులుగా 2వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మిమ్ములను చేర్చుటకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్వేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.09-11-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.వి.రమణమూర్తి
అడ్వకేట్, కాకినాడ. సెల్: 98485 02492

In The Court Of The IVth Additional Junior Civil Judge :: Kakinada
I.A.No.128/2023 in O.S.No.860/2021

Between:
State Bank Of India, Personal Banking Branch, Kakinada, Through Its Stressed Assets Resolution Centre (SARC) at Kakinada, Rep. by its Asst. General Manager, Kakinada.
...Petitioner /Plaintiff
AND
Badugu Rajkumar (Died) and Another
...Respondents /Defendants

TO: Proposed Respondent /2nd Defendant:
Badugu Sita Mahalakshmi, W/o. (Late) Raja Kumar, Aged 35 Years, D.No. 1-364/2, Rayadupalem, Opp. M.P.P.School, Ramanayyapeta, Kakinada-533005.

పై నెంబరు పిటీషనులో 1వ రెస్పాండెంటు /ప్రతివాది అయిన బడుగు రాజ్‌కుమార్ గారు చనిపోయినందున వారి వారసులుగా 2వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మిమ్ములను చేర్చుటకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్వేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.09-11-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.వి.రమణమూర్తి
అడ్వకేట్, కాకినాడ. సెల్: 98485 02492

మహారాజశ్రీ 3వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం
O.S.No. 217/2022

Between:
Balabhadra Venkatraju ...Plaintiff
AND
1) Arepu Karuna Priya, W/o. Late Rajendra Prasad, Hindu, Aged 50 Years, House Wife, D.No. 8-23-9, Putchalavari Street, Vulithota Vari Veedhi, Rajamahendravaram.
2) Arepu Sunil Datta, S/o. Late Rajendra Prasad, Hindu, Aged 25 Years, D.No. 8-23-9, Putchalavari Street, Vulithota Vari Veedhi, Rajamahendravaram.
3) Arepu Phani Datta, S/o. Late Rajendra Prasad, Hindu, Aged 23 Years, D.No. 8-23-9, Putchalavari Street, Vulithota Vari Veedhi, Rajamahendravaram.
...Defendants

పై నెంబరు దావాలో 1,2,3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున ది.10-11-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.ఎస్.ఎస్.మురళి మోహన్
జి.వి.రామలక్ష్మి
రాజమండ్రి, 01-11-23. అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ 5వ అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం
I.A.No. 1558/2019
In O.S.No. 57/2017

Between:
Sidda Annapurna
...Petitioner /Plaintiff
AND
Badireddy Buli Venkanna Dora and Others
...Respondents /Defendants
5) Badireddy Subha Lakshmi, W/o. Rama Krishna, Hindu, Aged 58 Years, Property, R/o. panchayat Office Road, Kolamuru Village, Rajahmundry Rural Mandal.
7) Sidda Kanaka Ratnam, W/o. Buli Venkanna Dora, Hindu, Aged 34 Years, Husband's Protection, R/o. Devipatnam Village & Mandal, E.G.District.
...5, 7 Respondents /Defendants

పై నెంబరు గంధ్రంలో మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున ది.10-11-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై గ్రంథములో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు గ్రంథము మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
జి.వి.రామలక్ష్మి
రాజమండ్రి, 01-11-23. అడ్వకేట్స్, రాజమండ్రి.

పబ్లిక్ నోటీస్

నా క్లైయింట్ పైబోడి సత్యవతి, W/o. వెంకటేశ్వరరావు, నివాసం డోర్ నెం. 5-129, మద్దెల పాలెం గ్రామం, విశాఖపట్నం జిల్లా వారి యొక్క సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా..,

1. నా క్లైయింట్ మెసెర్స్ చోలమండలం ఇన్వెస్మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెట్, (సి ఐ ఎఫ్ సి ఎల్) అమలాపురం బ్రాంచ్ నందు అప్పు తీసుకొనుచున్నారు. మునుకోటి రామకృష్ణ, మునుకోటి ఆదిలక్ష్మిలు కలిసి క్రింద ఉదహరించబడిన ఆస్తిని మా క్లయింట్ పైబోడి సత్యవతికి డాక్యుమెంట్ నెం.2217/2023, తేది. 09-03-2023వ రిజిస్టర్డ్ దాన పట్టా ద్వారా ఆస్తిని సంక్రమింప చేసినారు. కావున యావన్మందికి ఈ క్రింది షెడ్యూలు ఆస్తి గురించి ఎవరికైనా ఏమైనా అభ్యంతరములుగాని, క్లెయిములుగాని, హక్కులుగాని ఉన్న యెడల ఈ క్రింది ఉదహరించిన లాయరు గారికి డాక్యుమెంట్లు ప్రూఫ్‌తో సహా ఈ ప్రకటన వెలువడిన 7 దినములలో అభ్యంతరములు లిఖితపూర్వకముగా అందజేయవలెను. లేని యెడల ఈ షెడ్యూలు ఆస్తిపై ఏ విధమైన క్లెయిములు, అభ్యంతరములు లేవని తదుపరి చర్యలు తీసుకొనబడును.

__షెడ్యూలు ఆస్తి వివరం:__ డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, (పూర్వపు తూర్పుగోదావరి జిల్లా) అమలాపురం సబ్ రిజిష్టరీ, ముమ్మిడివరం మండలం, అనాతవరం గ్రామం, అనాతవరం గ్రామ పంచాయతీ గ్రామకంఠం రివిజన్ సర్వేనెం 95లో విస్తీర్ణం 194.22 చదరపు గజాలు స్థలంలో సమీప డో.నెం 2-163 లో స్థలం హద్దులు: __తూర్పు:__ ఎగ్జిక్యూటెంట్ స్థలం. __దక్షిణం:__ రోడ్డు. __పడమర:__ పైబోడి నాగమణికి చెందిన రేకుల షెడ్డు __ఉత్తరం:__ ఎగ్జిక్యూటెంట్ స్థలం. పై హద్దులలో గల స్థలము ఇందలి యాజిమెంటు హక్కులతో సహా.

ఇట్లు
టి.శాంతి కమల
అద్వకేట్, అమలాపురం-533201,
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్ నెం: 70136 65313

PUBLIC NOTICE

1.This Public Notice is given on instructions of my client **Pybodi Satyavathi, Wife of Venkateswararao**, Resident of Maddilapalem Village, Visakhapatnam District, Andhra Pradesh. My client borrowing loan from M/s. CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED (CIFCL), Amalapuram Branch. Munukoti Adilakshmi and Ramakrishna both of them executed Registered Gift Settlement Deed in favour of my client Pybodi Satyavathi on 09-03-2023 under Document No. 2217/2023 for the below mentioned property.

2. Therefore this Public Notice is issued to all, that any body has claim/right/objection over the schedule property, they shall come forward with documentary proof within Seven days from the date of this notice to the under signed, else it shall be deemed that there are no claims or objections over the schedule property. and the transaction will be proceeded with.

SCHEDULE: Dr.B.R.Ambedkar Konaseema District, previously East Godavari District, Amalapuram Sub Registry, Mummidivaram Mandal, Anathavaram Grama Panchayat, Anathavaram Village, Gramakantam, R.S.No. 95 an extent of 194.22 Square Yards site Nearer Door No. 2-163 bounded by: ***East:*** Site of Executant. ***West:*** Tin Roofed Shed of Pybodi Nagamani. ***South:*** Road . ***North:*** Site of Executant with all easementary rights therein.

By
T. SANTHI KAMALA
Advocate, AMALAPURAM-533201.
Dr. BR Ambedkar Konaseema District.
Cell No. 70136 65313

GENERAL NOTICE TO THE PUBLIC
IN THE COURT OF THE 7th ADDL. DISTRICT JUDGE E.G.: PEDDAPURAM
Guardian O.P. 57/2023

Between:
Malireddi Venkata Ramana
...Petitioner
(In the matter of minor son of petitioner by name Malireddi Mohan Veera Venkata Siva Surya Sai Bala Subrahmanyam)
AND
Nill ...Respondent

It is informed to the all the public, that My client Malireddi Venkata Ramana has preferred above named Guardian O.P. seeking permission to sell or mortgage the properties stood in the name of his minor son by name Malireddi Mohan Veera Venkata Siva Surya Sai Bala Subrahmanyam, i.e. the landed properties situated in Gandepalli mandal, Talluru village, bearing (1) S.No.428/2A, Ac.0-22cents; (2) S.No.428/2B, Ac.0-24cents; (3) S.No.31/2, Ac.0-32cents; (4) S.No.38/3, Ac.0-50cents; (5) S.No.225/4, Ac.0-24cents; (6) S.No.46/3, Ac.0-07cents; as a father and natural guardian, for the benefit and development of his minor son. If anybody has any objection in this regard, You are hereby summoned to appear in person or through an advocate before above **Hon'ble Court at 10:30 A.M. on 07-11-2023,** to submit your answer in above matter. Failing which the Hon'ble Court will proceed with the above case as per procedure and Law. This Notice was issued, through this News paper to You all, as per the Order of Hon'ble Court.

D.V.S.S.RAMACHANDRARAO,
Advocate, Flat No.A.2,
Balaji Paradise Apartment,
Sivalayam Street,
Peddapuram-533437.
Cell: 99856 91536